క్లుప్తంగా

పోషకాహారంతోనే ఆరోగ్య పరిరక్షణ

కొల్లూరు:పోషకాహారంతోనే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని ఐసీడీఎస్ దోనేపూడి సెక్టార్ సూపర్‌వైజర్ పి. నగరాజకుమారి తెలిపారు. కిష్కింధపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలలో భాగంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార పదార్థాల్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీయూపీ పాఠశాల ఉపాధ్యాయురాలు టి. లక్ష్మీరేఖ, ఎంఎల్‌హెచ్‌పీ హరిత, ఏఎన్‌ం దుర్గ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేమూరులో..

పోషకాలు కలిగిన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని గ్రామ సర్పంచ్ సజ్జా లక్ష్మీతిరుపతమ్మ తెలిపారు. స్థానిక అంబేడ్కర్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాల్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ ఆహారంలో ప్రతి రోజు ఐరన్, మాంసకృత్తులు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జె.వి. రమణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

24వ వార్డులో ఆరోగ్య సర్వే

రేపల్లె రూరల్: పట్టణంలోని 24వ వార్డులో ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) బృందం మంగళవారం సర్వే నిర్వహించింది. ప్రతి కుటుంబం ఆరోగ్య వివరాలు, ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, సేవల వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య కార్యక్రమాలు రూపకల్పన చేసేందుకు ఈ సర్వే దోహదపడుతుందని బృంద సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జాన్‌ప్రసాద్, ఎస్‌వో వేణు, సీహెచ్‌వో మల్లికార్జునరావు, సూపర్‌వైజర్ మురళి, రవి, త్యాగరాజు, ఏఎన్‌ఎం సునీత, ఆశాలు కమల, కీర్తి, కరీముల్లా పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

భట్టిప్రోలు: సోషల్ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి ధూళిపాళ్ల రమాదేవి సూచించారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భట్టిప్రోలు కేఎస్‌కే మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకుని లక్ష్యాల్ని చేరుకునే క్రమంలో అనేక ఆటంకాలు ఎదురవుతాయని తెలిపారు. వాటిని అధిగమించి చదువులో ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పి. మనోజ్ కుమార్, మండల నాయకురాలు హైమ, కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు



వెలమవారిపాలెంలో ఆర్థిక సాయం చేస్తున్న ఎంపీ మోపిదేవి

నగరం: ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు చెప్పారు. మండలంలోని ఏలేటిపాలెం, చిరకాలవారిపాలెం, వెలమవారిపాలెం, బొరమాదిగపల్లి, చల్లమ్మ అగ్రహారం, జంగంలంక, భట్టువారిపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 825 గడపలు తిరిగి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యల్ని తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. వెలమవారిపాలెం గ్రామస్తులు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని, జంగంలంక వాసులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని, చల్లమ్మ అగ్రహారం గ్రామస్తులు లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఆయన సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరుస్తున్న ఆయన్ను మరలా ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. వెలమవారిపాలెం గ్రామంలో రామాలయ అభివృద్ధికి రూ.50 వేలను కమిటీకి అందజేశారు. అదే గ్రామానికి చెందిన షేక్ మాలినీకి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు నాగమణి, సర్పంచ్ జాఫర్, ఎంపీటీసీ సభ్యుడు నాంచారయ్య, జిల్లా కార్యదర్శి ఎస్. కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ ఎస్. రత్నబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు డి. కొండలరెడ్డి మల్లేశ్వరి, నగేష్ పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరమే...

చెరుకుపల్లి: విద్యార్థులంతా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే త్వరితగతిన ప్రభుత్వ కొలువులో చేరవచ్చని ఎంఈవో పులి లాజర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చెరుకుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి.రెండు రోజులు జరిగే ఈ పోటీల్ని ఎంఈవో లాజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, త్రోబాల్, టెన్నికాయిట్, యోగా, అథ్లెటిక్స్‌లో అండర్-14, అండర్-17 విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారుల్ని మండల స్థాయిలో ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు మండలంలోని 11 పాఠశాలల నుంచి 250మంది విద్యార్థులకు పైగా పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కాటూరి లక్ష్మీనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు కాటూరి శ్రీనివాసరావు, వైఎస్సార్ ప్రసాద్, భాగ్యలక్ష్మి, రాధాకృష్ణ, ప్రమీల, పద్మావతి పాల్గొన్నారు.

నేటి నుంచి కొల్లూరు మండల ఆటల పోటీలు

కొల్లూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి కొల్లూరు మండల పాఠశాలల స్థాయి ఆటల పోటీలు, క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు కన్వీనర్ పెదపూడి నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లూరు బాలురోన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఆటల పోటీల్లో మండలంలోని బాలబాలికలంతా పాల్గొనాలని ఆయన సూచించారు. రెండ్రోజుల పాటు నిర్వహించనున్న ఆటల పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, షటిల్, బాల్‌బ్యాడ్మింటన్, టెన్నీకాయిడ్, అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో మండల టీమ్‌లను ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

విజిలెన్స్ ఈఈ మూర్తి

రేపల్లె రూరల్: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ ఈఈ కేవీఎల్‌ఎన్ మూర్తి హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించి, అనంతరం పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. విద్యుత్ అధికారులు 59 బృందాలుగా మండలంలోని అన్ని గ్రామాల్లో 4,338 గృహ, 130 వాణిజ్య, 65 ఆక్వా సర్వీసుల్ని తనిఖీ చేసినట్లు చెప్పారు. 159 సర్వీసుల వారు అదనపులోడును వినియోగిస్తున్నట్లుగా గుర్తించి సంబంధిత యజమానులకు రూ.6,42,260 జరిమానా విధించామని తెలిపారు. అనుమతించిన కేటగిరికి విరుద్ధంగా లోడు వాడుతున్న వారు ఆరుగురిని గుర్తించి రూ.16,000 జరిమానా, అక్రమ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ముగ్గురిని గుర్తించి రూ.45,000 జరిమానా విధించామని చెప్పారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ ఈఈ వి.వి. చిరంజీవి, డీఈలు అశోక్, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, ఎస్.భాస్కరరావు, తెనాలి డివిజన్‌లోని ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి

కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్



గిరిజనులతో మాట్లాడుతున్న శంకర్ నాయక్

బాపట్ల: గిరిజనుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గిరిజన తెగల కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ వెల్లడించారు. ఆయన బుధవారం అడవి పంచాయతీలో గిరిజన కుటుంబాలతో సమావేశమయ్యారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గత 75 ఏళ్లలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గిరిజన సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. విద్య, వైద్య, సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. బాపట్ల జిల్లా సూర్యలంక అడవి పంచాయతీలో గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. కమిషన్ ఆదేశాల మేరకు సమస్యల్ని తెలుసుకున్నట్లు చెప్పారు. గ్రామంలో నలభై సంవత్సరాలుగా గిరిజన కుటుంబాలు రేషన్ కార్డు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని శంకర్ నాయక్ చెప్పారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాజ్ దిబోరా, తహసీల్దార్ సంధ్యారాణి, గిరిజన సంఘాల ప్రతినిధులు దేవరకొండ రాము, కె. ప్రసాద్, ఎస్. ధర్మరాజు పాల్గొన్నారు.

చందాలకు విద్యార్థుల్ని వినియోగిస్తే చర్యలు


ఎంఈవో కేసనశెట్టి సురేష్

రేపల్లె రూరల్: వినాయక చవితి పండుగ పురస్కరించుకుని ఆయా కమిటీల సభ్యులు విద్యార్థులు, చిన్నారులతో చందాల్ని వసూలు చేయిస్తే చర్యలు తప్పవని ఎంఈవో కేసనశెట్టి సురేష్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. పట్టణంలో పలుచోట్ల పలువురు చిన్నారులు, విద్యార్థులు చందాలకు వెళుతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరైతే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. గైర్హాజరుకు సంబంధించిన వివరణను సేకరించాలని చెప్పారు. పట్టణ ప్రజలు కూడా చిన్నారులు, విద్యార్థుల్ని ఎవరైనా చందాలకు వస్తే సంబంధిత పోలీసులకు గానీ, మండల విద్యావనరుల కేంద్రంలో గానీ సమాచారం అందించాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇన్‌చార్జ్ ట్రాన్స్‌కో ఏఈ ఏడుకొండలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు మృతి



యడవూరు (వేమూరు): యడవూరు మాజీ సర్పంచ్ కుర్రా కోటేశ్వరరావు(83) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన కోడలు కుర్రా నాగ మల్లేశ్వరి ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌తో పాటు రాష్ట్ర హిస్టరీ అకాడమీ చైర్‌పర్సన్‌గా పని చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆయన భౌతికకాయానికి నివాళ్లర్పించి, కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

నగరం: మండలంలోని చిరకాలవారి పాలెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఉప్పాల నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీ మోపి దేవి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్. కోటేశ్వరరావు, సర్పంచ్ జాఫర్, రాఘవరావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి పింఛన్



మంత్రి మేరుగ నుంచి పింఛన్ అందుకుంటున్న టీడీపీ నాయకుడు శ్రీనివాసరావు

కొల్లూరు : వైఎస్సార్ సీపీ పాలనలో రాజకీయాలకు అతీతంగా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయనడానికి నిదర్శనంగా టీడీపీ నాయకుడికి డప్పు కళాకారుడి కోటాలో నూతన పింఛన్ మంజూరైంది. వేమూరులో బుధవారం నిర్వహించిన నూతన ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొల్లూరు ఎస్సీ ఏరియాకు చెందిన టీడీపీ ఎస్సీ సెల్ విభాగం నాయకుడు గుంటూరు శ్రీనివాసరావుకు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున నూతనంగా మంజూరైన పింఛన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ ఉప్పు శిరీష, కొల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వేమూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ విభాగం నాయకుడు కూచిపూడి మోషే పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



డీఎస్పీ మురళీకృష్ణ

రేపల్లె: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని రేపల్లె డీఎస్పీ తక్కెళ్లపాటి మురళీకృష్ణ సూచించారు. స్థానిక కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 18న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసే వారు రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో సంబంధిత పోలీసు స్టేషన్‌లో అనుమతులు పొందాలని తెలిపారు. ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు, గుర్తింపు కార్డుల్ని సంబంధిత పోలీసు స్టేషన్‌లో అందించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో విగ్రహం ఏర్పాటు చేసే వారు అనుమతులు పొందాలని చెప్పారు. అగ్నిమాపక, విద్యుత్‌శాఖ అనుమతులతో పాటు వారి నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ప్రతిష్ఠించనున్న విగ్రహాల ఎత్తు, బరువు, నిమజ్జనం నిర్వహించే తేదీ, రూట్ మ్యాప్‌లను పోలీసు స్టేషన్‌లో అందించాలని తెలిపారు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు ఉంచాలన్నారు. భద్రత దృష్ట్యా మండపాలలో ఆర్గనైజింగ్ కమిటీల సభ్యులు రాత్రిపూట కూడా అందుబాటులో ఉండాలని తెలియజేశారు. మండపాలలో విగ్రహాల వద్ద విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు.

150 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

నిజాంపట్నం: నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని నగరం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని దిండి పంచాయతీ పరిధిలోని అదవల కేసనవారిపాలెం, అడవులదీవి గ్రామాల్లో బుధవారం దాడులు నిర్వహించారు. రెండు గ్రామాలకు వెళ్లే మడ అడవుల్లో 150 లీటర్ల బెల్లం ఊటతో పాటు నాటుసారా తయారీకి ఉపయోగించే సామగ్రిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అడవులదీవి గ్రామంలో నాగేశ్వరమ్మ ఇంటి వద్ద మూడు లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకుని, కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

RP/554/2019 in OA/742/2017

(1) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, అయోధ్యా నగర్ బ్రాంచ్, గుంటూరు జిల్లా వర్సెస్ శ్రీ పాలడుగు చైతన్య మధ్యనున్న ఓ.ఎ. నెం.742/2017 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థల బుణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 07.09.2020 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింది సంతకందారునికి పంపబడినది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.41,80,598.75/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు) తో తదుపరి వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.554/2019 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD) శ్రీ పాలడుగు చైతన్య, తండ్రి: వెంకట రాయుడు, ఫ్లాట్ నెం. 14, శివలీల అపార్ట్‌మెంట్స్, 3వ లైన్, అశోక్‌నగర్, గుంటూరు జిల్లా.

(3) తేది 31.08.2023 నాటికి బకాయి రూ. 57,69,454 (తేది 31.08.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించబడినవి.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించబడినది. వేలం తేదీ, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపు మొత్తం మొదలైనవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించబడినవి.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 25.10.2023, సా॥ 4 గం.ల వరకు | వేలం తేది: 27-10-2023

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి లోని ఐటెం నెం. 1 నుండి 7	ఎ. 18.44 సెంట్లు వ్యవసాయ భూమి	రూ. 1,00,00,000	రూ. 10,00,000/-	రూ. 1,00,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అక్షన్ బిడ్ అకౌంట్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, అయోధ్యా నగర్ బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 180502000000111, IFSC Code: IOBA0001805 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫోన్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిస్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 26.10.2023 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, వివరణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు సీనియర్ మేనేజర్ శ్రీ జనంత్ కుమార్ సాహూ (ఫోన్: 7893833903, 0863-2596224), ఇ-మెయిల్ ఐడి: iob1805@iob.in వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరిశీలించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, వినుకొండ ఎస్ఆర్ఓ, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నూజెండ్ల మండలం, నూజెండ్ల గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం. 208/5లోని ఎ. 1.49 సెంట్లు లేదా 0.602 హెక్టార్లు వ్యవసాయ భూమి, దారి హక్కులతో. హద్దులు: తూర్పు: పోరంబోకు, దక్షిణం: బంజరు భూమి, పడమర: మంచికంటి పేరి రెడ్డి భూమి, ఉత్తరం: బంజారు భూమి.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, వినుకొండ ఎస్ఆర్ఓ, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నూజెండ్ల మండలం, నూజెండ్ల గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం. 148, 149, 160, 168, 160, 155, 156, 184 మరియు 212 లోని ఎ. 5.09 సెంట్లు లేదా 2.058 హెక్టార్లు వ్యవసాయ భూమి, దారి హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: బత్తుల ఆదెమ్మ భూమి, దక్షిణం: ఎగ్జిక్యూటెంట్స్ భూమి, పడమర: గంగినేని వెంకటేశ్వర్లు మరియు ఇతరుల భూమి, ఉత్తరం: వాగు

ఐటమ్ నెం.3: గుంటూరు జిల్లా, వినుకొండ ఎస్ఆర్ఓ, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నూజెండ్ల మండలం, నూజెండ్ల గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం. 209/1 లోని ఎ. 1.45 సెంట్లు విస్తీర్ణం గల మెట్ట భూమి, దారి హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: కండ్లకుంట వెంకటప్పయ్య భూమి, దక్షిణం: కుర్రంగి సుబ్బారావు భూమి, పడమర: అరిగెల చిన నాగయ్య భూమి, ఉత్తరం: పమ్మగూరి త్రిపుర రెడ్డి భూమి.

ఐటమ్ నెం.4: గుంటూరు జిల్లా, వినుకొండ ఎస్ఆర్ఓ, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నూజెండ్ల మండలం, నూజెండ్ల గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం. 149, 153/1A, 173, 160, 157, 158, 164, 162, 150, 172, 152 లోని ఎ. 7.63 సెంట్లు విస్తీర్ణం గల భూమి, దారి హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: బత్తుల ఆదెమ్మ భూమి, దక్షిణం: ఎన్.ఎస్.సి. కాలువ, పడమర: గంగినేని వెంకటేశ్వర్లు భూమి, ఉత్తరం: వాగు యొక్క భూమి.

ఐటమ్ నెం.5: గుంటూరు జిల్లా, వినుకొండ ఎస్ఆర్ఓ, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నూజెండ్ల మండలం, నూజెండ్ల గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం. 130/1లోని ఎ. 1.22 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయ భూమి, దారి హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: ఉబ్బిగడ్డ వెంకటేశ్వరరావు మరియు ఇతరుల భూమి, దక్షిణం: వాగు, పడమర: యండ్రాతి చిన్నబ్బాయి భూమి, ఉత్తరం: అమిరెడ్డి గోవిందా రెడ్డి భూమి.

ఐటమ్ నెం.6: గుంటూరు జిల్లా, వినుకొండ ఎస్ఆర్ఓ, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నూజెండ్ల మండలం, నూజెండ్ల గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం. 149, 154, 155 లోని ఎ. 1.31 సెంట్లు మెట్ట భూమి, దారి హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: బత్తుల ఆదెమ్మ భూమి, దక్షిణం: ఎగ్జిక్యూటెంట్స్ భూమి, పడమర: గంగినేని వెంకటేశ్వర్లు భూమి, ఉత్తరం: వాగు.

ఐటమ్ నెం.7: గుంటూరు జిల్లా, వినుకొండ ఎస్ఆర్ఓ, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నూజెండ్ల మండలం, నూజెండ్ల గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం. 414/2, 393 లోని ఎ. 0.50 సెంట్లులో ఎ. 0.25 సెంట్లు మెట్ట భూమి, దారి హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: బంజరు, దక్షిణం: పాలడుగు శ్రీరాములు భూమి, పడమర: షెడ్యూల్ బి క్రింద ఆస్తి, ఉత్తరం: డొంక.

మొత్తం విస్తీర్ణం: ఎ. 18.44 సెంట్లు (వాస్తవిక విస్తీర్ణం ఎ. 18.59 సెంట్లు)

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.30-08-2023 న జారీచేయడమైనది)

సం/- వి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

పురుగు మందుల వినియోగం తగ్గించాలి

కొల్లూరు : వరిలో అవసరమైన మేరకే రైతులు పురుగు మందులు వాడుకోవాలని ఏరువాక కో-ఆర్డినేటర్ ఓబయ్య సూచించారు. అనవసరమైన మందుల పిచికారీని తగ్గించుకోవడం వల్ల దిగుబడులు కూడా పెరుగుతాయని చెప్పారు. మండలంలోని క్రాపలో బుధవారం ఆయన వరి పంటలో చీడపీడల్ని కీటక విభాగం శాస్త్రవేత్త సురేఖాదేవి, రైతు శిక్షణ కేంద్రం డెప్యూటీ డైరెక్టర్ విజయనిర్మలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. పంటకు ఆశించిన చీడపీడల్ని ముందుగా గ్రహించి వ్యవసాయశాఖాధికారుల సూచనల మేరకే మందులు పిచికారీ చేసుకున్న పక్షంలో, రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంటపై తెగుళ్ల ప్రభావం అంతగా లేదని పేర్కొన్నారు. కొల్లూరు ఏవో ఆర్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటింటికీ ధర్మ ప్రచారం ప్రారంభం

రేపల్లె: హైందవ సంస్కృతిని పరిరక్షించేందుకు సమరసత సేవా ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని రేపల్లె సబ్ డివిజన్ కన్వీనర్ క్రాప రవికుమార్ తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ధర్మ ప్రచార కార్యక్రమాన్ని పట్టణంలోని 1వ వార్డు శ్రీరామ్‌నగర్‌లోని రామాలయం వద్ద బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో విశిష్టమైన హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేసి, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల్ని పరిరక్షించేందుకు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకు ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు, సహ కన్వీనర్ శాంతి బాబూరావు, మహిళా కన్వీనర్ గొరిపర్తి రాధ, సభ్యులు వక్కలగడ్డ వెంకట్రామయ్య, నంబూరి రమాదేవి పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

భట్టిప్రోలు: మండలంలోని ఓలేరు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఉదయం, సాయంత్రం నిర్వహించనున్నట్లు సర్పంచ్ మేరుగ రంగారావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు బుధవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఈకేవైసీ నమోదు తప్పనిసరి

వేమూరు: ఖరీఫ్‌లో పంటలు సాగు చేస్తున్న రైతులంతా ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ డెప్యూటీ డైరెక్టర్ ఎం.విజయనిర్మల తెలిపారు. మండలంలోని జంపని, వేమూరు గ్రామాల్లో ఈ- క్రాప్ నమోదును బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్‌లో వరి సాగు చేస్తున్న ప్రతి రైతూ ఈ- పంటతో పాటు ఈకేవైసీ చేయించు కోవాలని ఆమె సూచించారు. వర్షాలకు వరికి ఆకు ముడత సోకుతోందని, నివారణకు వేప నూనె పిచికారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చందోలు సునీత, సురేఖ, ఓబులయ్య, రైతులు పాల్గొన్నారు.